జ్వాల
# దశ
నిజం.. నిర్భయంగా..

WWW. DASHANEWS .COM
మంగళవారం
16 12 2025
సంపుటి 1 సంచిక 25
పేజీలు : 04
RNI : TGTEL/25/A4195



## విలేకరులు కావలెను
నిత్య నూతన ఒరవడితో నిజాలను నిర్భయంగా అందిస్తూ, ప్రత్యేకంగా వార్తా కథనాలను ఎప్పటికప్పుడు ప్రచురిస్తున్న దశ పత్రికలో భాగమయ్యేందుకు తెలంగాణ రాష్ట్రంలోని ఆసక్తిగల అభ్యర్థులను ఆహ్వానిస్తున్నాము.

జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్ ఆర్.సీ.ఇన్చార్జులు
మండల రిపోర్టర్స్ క్రైమ్ రిపోర్టర్లు

7337546647
(మీ వివరాలను వాట్సప్‌లో పంపగలరు)




### కాంగ్రెస్ అంటే అభయహస్తం కాదు, రిక్త హస్తం :కేటీఆర్
దశ, హైదరాబాద్:
రెండో దశ పంచాయతీ ఎన్నికల్లోనూ - అద్వితీయ ఫలితాలు సాధించిన గులాబీ 4



### ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఎందరికో ఆదర్శంగా నిలిచారు
దశ, హైదరాబాద్:ప్రతి ఒక్కరి మనసుల్లో బాలసుబ్రహ్మణ్యం చిరస్థాయిగా ఉండిపోతారని, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం 4




### రోడ్డు ప్రమాదంలో ఎంబీబీఎస్ స్టూడెంట్ దుర్మరణం
దశ, ఎల్బీనగర్ : రోడ్డు ప్రమాదంలో ఎంబీబీఎస్ స్టూడెంట్ దుర్మరణం చెందగా, ఆమె తండ్రి తీవ్ర గాయాల 4



## భారత స్క్వాష్ జట్టుకు సీఎం రేవంత్ అభినందనలు
**దశ, హైదరాబాద్:**

స్క్వాష్ ప్రపంచ కప్ విజేతగా నిలిచిన భారత స్క్వాష్‌జట్టుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. చెన్నై వేదికగా జరిగిన మిక్స్డ్ టీమ్ స్క్వాష్ ప్రపంచ కప్-2025 టైటిల్ను గెలుచుకున్న తొలి ఆసియా జట్టుగా టీమ్ ఇండియా చరిత్ర సృష్టించడం గర్వకారణమన్నారు.స్క్వాష్ ప్రపంచ కప్ టోర్నమెంట్లో అద్భుత ప్రతిభను ప్రదర్శించిన జోష్నా చినప్ప, అభయ్ సింగ్, అనాహత్ సింగ్, వేలవన్ సెంథిల్ కుమార్లను ముఖ్యమంత్రి గారు ప్రత్యేకంగా ప్రశంసించారు. భారత స్క్వాష్ జట్టు అజేయ ప్రస్థానం, ప్రపంచ కప్లో సాధించిన ఈ చరిత్రాత్మక విజయం దేశవ్యాప్తంగా క్రీడాభిమానుల్లో కొత్త ఉత్సాహం, స్ఫూర్తిని నింపిందని పేర్కొన్నారు.

## ఎగ్జిబిషన్ మ్యాచ్‌లలో ఆడని మెస్సీ..
### కాళ్లకు 9 వేల కోట్ల ఇన్సూరెన్స్ కారణం
**దశ, హైదరాబాద్:**



మెస్సీ మన గడ్డ మీద అడుగుపెడుతున్నాడు అంటే ఫుట్ బాల్ అభిమానులంతా అతని ఆటను చూడొచ్చు అని ఆశపడ్డారు. ప్రపంచంలో అత్యధిక మంది వీక్షించే ఈ గేమ్‌లో GOAT వస్తున్నాడు అంటే... కళ్ల ముందే మాయచేసే అతని పాదాల మాయాజాలాన్ని ప్రత్యక్షంగా చూడొచ్చని సగటు అభిమాని ఆశపడ్డాడు. హైదరాబాద్‌లో మెస్సీకి..తెలంగాణ సీఎంకు మ్యాచ్ ఉంటుందని కూడా ప్రచారం చేశారు. కానీ మెస్సీ మన హైదరాబాద్‌లోనే కాదు.. కోల్‌కతా, ముంబైలలో ఎక్కడా మ్యాచ్ ఆడలేదు. ఫుట్‌బాల్ అంటే పిచ్చి ఉన్న కోల్‌కతా ప్రేక్షకులైతే.. మైదానాన్ని ధ్వంసం చేసి పడేశారు. జనాలు అంత అశపడుతున్నా.. మెస్సీ ఎందుకు కాలు కదపలేదు. ఎంత గ్రేటెస్ట్ అయితే మాత్రం అంత ఈగోనా.. ? (అని మనకు అనిపించడం సహజం). మెస్సీ మ్యాచ్ మిగతా 4వ పేజీలో

## దేశంలో ఏడో ప్లేస్‌లో
# తెలంగాణ ఎగుమతులు...

గత ఎనిమిదేళ్లలో తెలంగాణ ఎగుమతులు ఇలా..
ఎగుమతులు (మిలియన్ డాలర్లలో)

| | |
|---|---|
| 2017-18 | 6,572 |
| 2018-19 | 7,168 |
| 2019-20 | 7,359 |
| 2020-21 | 8,707 |
| 2021-22 | 10,951 |
| 2022-23 | 11,412 |
| 2023-24 | 14,026 |
| 2024-25 | 19,123 |

### ఐటీ, ఫార్మా రంగా ఉత్పత్తులే ప్రధానం..గుజరాత్ టాప్, చండీగఢ్ లాస్ట్..

> *తెలంగాణ ఎగుమతులు ఈ ఏడాది గణనీయంగా పెరిగాయి. దేశంలో తెలంగాణ ఎగుమతుల్లో ఏడో ర్యాంకు సాధించింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన 'హ్యాండ్‌బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్ ఆన్ ఇండియన్ స్టేట్స్ 2024–25' ప్రకారం, తెలంగాణ ఎగుమతులు 2023–24లో 14,026 మిలియన్ డాలర్ల నుంచి 2024–25లో 19,123 మిలియన్ డాలర్లకు పెరిగాయి. ఇది ఒకేఏడాదిలో 5,097 మిలియన్ డాలర్ల (సుమారు 5 వేల మిలియన్ డాలర్ల) పెరుగుదల.*



**దశ, హైదరాబాద్:**

2017-18 నుంచి ఎనిమిదేళ్ల డేటాలో దేశంలో ఎగుమతుల విలువలో తెలంగాణకు ఏడో స్థానం లభించింది. ఐటీ, ఫార్మా రంగా ఉత్పత్తులే ప్రధానం.. తెలంగాణ ఎగుమతుల్లో ఐటీ సాఫ్ట్‌వేర్ ఉత్పత్తులు, ఔషధ ఫార్ములేషన్లు, బల్క్ డ్రగ్స్ ప్రధాన భాగం. ఇంజనీరింగ్ వస్తువులు, రసాయనాలు, ఏరోస్పేస్ పరికరాలు, వ్యవసాయ ఉత్పత్తుల్లో విత్తనాలు, బియ్యం, పత్తి కూడా కీలకం. ఐటీ ఎగుమతుల్లో దేశంలో అత్యధిక పెరుగుదల సాధించిన రాష్ట్రాల్లో తెలంగాణ ముందంజలో ఉందని నిపుణులు మిగతా 4వ పేజీలో

## ఈ కేవైసీ చివరి 15 రోజులు.



**ఈకేవైసీ పూర్తి చేయకుంటే రేషన్ కోటా నిలిపివేత.**

**దశ, హైదరాబాద్:**
రేషన్ కార్డుదారులకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ హెచ్చరిక జారీ చేసింది. రేషన్‌కార్డు దారులందరికీ ఈకేవైసీ తప్పనిసరి చేసిన సంగతి తెలిసిందే. ఈ ప్రక్రియ పూర్తి కాని యూనిట్లకు ఈకేవైసీ పూర్తి చేయకుంటే రేషన్ కోటా నిలిపివేస్తామని ఇప్పటికే అధికారులు పలుమార్లు హెచ్చరించినా జనాలు నిర్లక్ష్యం వీడటం లేదు. రేషన్ కార్డుల్లో పేర్లు ఉన్న సభ్యులందరూ సమీపంలోని రేషన్ దుకాణాలకు వెళ్లి ఈపాస్ యంత్రంలో బయోమెట్రిక్ వేలిముద్రలు వేసి అప్‌డేట్ చేయించుకోవాలి. రేషన్ కార్డు సభ్యులు ఈకేవైసీ చేసుకుంటేనే రేషన్ అందిస్తామని, లేదంటే వారందరికీ రేషన్ ఆపివేస్తామని అధికారులు స్పష్టం చేస్తున్నారు. దీంతో రేషన్ కార్డుల వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు.రెండేండ్లుగా ఈకేవైసీ ప్రక్రియ కొనసాగుతున్నా వినియోగదారులు పూర్తి స్థాయిలో అప్‌డేట్ చేసుకోవడం లేదు. ఈ క్రమంలో డిసెంబర్ 31వ తేదీలోపు మిగిలిన వారంతా ఈకేవైసీ పూర్తి చేసుకోవాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రకటన వెలువరించారు. ఈలోపు ఈకేవైసీ చేయించుకోని వారందరికీ రేషన్ కోటా ఉండదని 4లో


## చలి తీవ్రతకు వణుకుతోన్న ఉత్తరభారతం
*దారుణంగా పడిపోయిన విజిబిలిటీ. ఢిల్లీని కమ్మేసిన పొగమంచు.. 100కుపైగా విమానాలు రద్దు.*

**దశ, న్యూ ఢిల్లీ:**



చలి తీవ్రతకు ఉత్తరభారతం వణుకుతోంది దేశ రాజధాని ఢిల్లీ సహా యూపీ, పంజాబ్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ సహా పలు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు పడిపోవడంతో చలి తీవ్రత పెరిగింది. ఆయా ప్రాంతాలను మిగతా 2లో

## రాహూల్ గాంధీ పై సోషల్ మీడియాలో సెటైర్లు
### గ్లోబల్ సమ్మిట్ కంటే మెస్సీనే ఎక్కువా అంటూ కామెంట్స్.



**దశ, హైదరాబాద్:**తెలంగాణ ప్రభుత్వం పెట్టుబడులను ఆహ్వానించేందుకు, ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు పెంచేందుకు డిసెంబర్ 8, 9వ తేదీల్లో హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ నిర్వహించింది. ఈ సమ్మిట్‌కు మిగతా 2లో

## ఎలిమినేడులో బీఆర్ఎస్ నేతల విస్తృత ప్రచారం
**బీఆర్ఎస్ నేతలు మంచిరెడ్డి కిషన్ రెడ్డి & ప్రశాంత్ రెడ్డి ఎలిమినేడులో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.**



**దశ, ఇబ్రహీం పట్నం :**

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సోమవారం ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మంద యాదమ్మ దయానంద్ కి మద్దతుగా నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి , రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి 4వ పేజీలో

## గులాబీకి ఊహించని ఫలితాలు..
### అధికార పార్టీకి..బీఆర్ఎస్ కంటే ఎక్కవ స్థానాలే.అయినా స్యాటిస్‌ఫైగా లేదట.



**దశ, హైదరాబాద్:**
తెలంగాణలో మొదటి దశ పంచాయతీ ఎన్నికల ఫలితాలు ఇంట్రెస్టింగ్‌గా మారాయి. ఎన్నో ఆశలు పెట్టుకున్న అధికార పార్టీకి.. బీఆర్ఎస్ కంటే ఎక్కవ స్థానాలే వచ్చాయి. అయితే ఫస్ట్ ఫేజ్ సర్పంచ్ ఎన్నికల ఫలితాలపై అధికార కాంగ్రెస్ అంత స్యాటిస్‌ఫైగా లేదట. పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగుతోంది. తొలి విడతలో మెజారిటీ స్థానాలను కైవసం చేసుకున్న హస్తం పార్టీ.. మలి విడతలోనూ అదే జోరు కొనసాగించింది. ఆదివారం జరిగిన రెండో విడత ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులే అత్యధిక స్థానాల్లో విజయబావుటా ఎగురవేశారు. మలి విడతలో 192 మండలాల పరిధిలోని 3911 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరగ్గా.. 2200కు పైగా స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారు. మెజారిటీ సీట్లను సాధించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో అధికార పార్టీ తన పట్టును నిలుపుకున్నట్లయింది. మరోవైపు ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి కూడా మలి విడత ఫలితాలు కాస్త ఊరటనిచ్చాయి. మలి విడతలో మొత్తం 4332 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉంది. అయితే వీటిలో 415 స్థానాలు ఏకగ్రీవం కాగా.. ఐదు గ్రామాల్లో నామినేషన్లు దాఖలు కాలేదు. మిగిలిన 3,911 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరిగాయి. కాగా, రెండో విడతలో గెలిచిన స్వతంత్ర అభ్యర్థుల్లో ఎక్కువ మంది కాంగ్రెస్ మిగతా 4వ పేజీలో

దశ
నిజం.. నిర్భయంగా..



## పోస్టల్ బ్యాలెట్‌ను ఉపయోగించుకున్న ఉద్యోగులు

**దశ, చిన్నంబావి :** చిన్నంబాయి మండలంలో సోమవారం మూడవ విడత పోస్టల్ బాల్యట్ ఎలక్షన్లు ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగులు మండలంలోని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డర్ కాపీ ఆధారంగా బ్యాలెట్ ఓట్లు వేసుకునేందు కు దరఖాస్తు చేసుకున్నారు. దీంతో చిన్నం బాయి మండలం ఎంపీడీవో ఆఫీస్ దగ్గర పోలింగ్ బూత్ ఏర్పాటు చేయడం జరిగింది. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఎంపీడీవో ఆఫీస్ దగ్గర ఓట్లు వినియోగించుకున్నారు. మండలంలో ఉద్యోగులు ఓట్లను పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నట్లు ఎంపీడీఓ ఆదర్శ్ గౌడ్ తెలిపారు. ఈ పోస్టల్ బ్యాలెట్ ఎలక్షన్స్ ను జిల్లా అడిషనల్ కలెక్టర్ ఏ యాదయ్య గారు సందర్శించారు. ఎలక్షన్లు ఏ విధంగా జరుగుతున్నాయి అని ఎంపీడీవో ఆదర్శం గౌడ్‌ని అడిగి తెలుసుకున్నారు. ఈ ఎలక్షన్లు ఎలాంటి ఆహ్వానించనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగాయని ఆదర్శ గౌడ్ గారు అడిషనల్ కలెక్టర్ గారికి వివరించడం జరిగింది. ఈ యొక్క ఎలక్షన్స్ ప్రశాంతంగా జరిగినవి అని వివరించారు.



# మునగాల సర్పంచ్ ఫలితాల ప్రకటనలో అధికార దుర్వినియోగం

- బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తొగర్ రమేష్
- అక్రమ మార్గంలో అర్ధరాత్రి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిచినట్లుగా ప్రకటించడం అన్యాయం
- రీకౌంటింగ్ కు అవకాశం ఇవ్వకపోవడంపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం




**దశ, కోదాడ:** మునగాల గ్రామపంచాయతీకి గత ఆదివారం జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వేట నాగలక్ష్మి విజయం సాధించినప్పటికీ కావాలని డబ్బు అధికార బలంతో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల ద్వారా స్థానిక ఎన్నికల అధికారితో ఫోన్లో రాయబారాలు నడిపి అక్రమంగా అర్ధరాత్రి వేళ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నల్లపాటి ప్రమీల ఐదు ఓట్ల మెజార్టీతో గెలుపొందినట్లు ప్రకటించడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తొగరు రమేష్ మండిపడ్డారు, సోమవారం మండల కేంద్రంలోని స్థానిక పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సందర్భంగా గ్రామప్రజలు ఇచ్చిన ప్రజాతీర్పును గౌరవించకుండా అడ్డదారులలో అధికారంకోసం ఆరులుచాస్తూ ఓడిపోతున్నామని ముందే గ్రహించి పెద్ద ఎత్తున పోలీసు బలగాలను రంగంలోకి దింపి స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకుల న్యాయ సమ్మతమైన రీకౌంటింగ్ నిర్వహణ నియమ నిబంధనలు కూడా పక్కనపెట్టి అధికార పార్టీకి స్థానిక ఎన్నికల అధికారులు సైతం దాసోహమై అందరూ కలిసి అడ్డదారులలో అర్ధరాత్రి వేళ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించినట్లు ప్రకటించుకోవడం ప్రజాస్వామ్యాన్ని ప్రజలు వినియోగించుకున్న ఓటు హక్కును దుర్వినియోగం చేయడమేనని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు, మునగాల గ్రామపంచాయతీ పరిధిలో జరిగిన ఎన్నికల తీరును ప్రజలందరూ గమనిస్తున్నారని, ప్రజాక్షేత్రంలో తప్పకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రజలు బుద్ధి చెబుతారని తమ పార్టీ అభ్యర్థి వేట నాగలక్ష్మి నైతికంగా విజయం సాధించిన అధికార దుర్వినియోగంతో కాంగ్రెస్ పార్టీ సర్పంచిగా గెలిచినట్లు ప్రకటించుకున్న విధానంపై తాము న్యాయస్థానాన్ని ఆశ్రయించి ఎన్నికల ఫలితాల రీకౌంటింగ్ నిర్వహణకు న్యాయపోరాటం చేస్తామని వారు తెలిపారు, ఈ సమావేశంలో మునగాల పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఉడుం కృష్ణ, పార్టీ నాయకులు ఎల్ పి రామయ్య, వేట శివాజీ, దొంగరి శ్రీను, వసంత కుమార్, అమర్నాథ్, మనోజ్, నల్లపాటి నాగరాజు, జానీ, సైదా, నాగబాబు, గట్టుగురుమూర్తి, తదితరు పాల్గొన్నారు.



# చంపాపేట నల్ల పోచమ్మ ఆలయ పునర్నిర్మాణం

- రూ.25 లక్షల సొంత నిధులతో పనులు చేయిస్తా
- చంపాపేట్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి


**దశ, ఎల్బీనగర్:** చంపాపేట డివిజన్ పరిధిలోని పోచమ్మ గడ్డ బస్తీలో నెలకొన్న ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరిస్తానని కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి అన్నారు. కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి, జీహెచ్ఎంసీ శానిటేషన్, ఇంజినీరింగ్, ఎలక్ట్రిసిటీ, వాటర్ వర్క్స్ తదితర విభాగాల అధికారులు సోమవారం బస్తీలో పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... పోచమ్మ గడ్డలోని నల్ల పోచమ్మ తల్లి దేవాలయ పునఃనిర్మాణానికి సొంత నిధుల రూ.25 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. పూజా కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు అనుకూలంగా, భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆలయ నిర్మాణం చేపడతామని తెలిపారు. ఈ పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పోచమ్మ గడ్డలో రూ.40 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని, బస్తీలో పూర్తిస్థాయిలో కేబుల్ వైర్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. చంపాపేట డివిజన్‌లో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, భవిష్యత్తులో మరిన్ని మౌలిక వసతుల పనులు చేపట్టి కాలనీలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ ఏఈ సురేష్, వాటర్ వర్క్స్ ఇన్‌స్పెక్టర్ సంజీవ్, జవాన్ నరసింహ, ఎస్ఎఫ్ఏ శరత్, కరెంట్ లైన్‌మన్ గణేష్, పోచమ్మ గడ్డ బస్తీ వాసుల ప్రెసిడెంట్ గంగా బాబు, జనరల్ సెక్రటరీ నరసింహ, బీజేపీ చంపాపేట్ డివిజన్ అధ్యక్షుడు పొరెడ్డి రవీందర్ రెడ్డి, నాయకులు లింగాల దశరథ్ గౌడ్, కరుణాసాగర్, గూడూరు అవినాష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుమిత్ సింగ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## శివారు కాలనీలకు ఆర్టీసీ సేవలు





**దశ, ఎల్బీనగర్ :** ఎల్బీనగర్ నియోజకవర్గంలో నూతనంగా వెలిసిన కాలనీలకు ఆర్టీసీ బస్ సర్వీసులు అందుబాటులోకి వస్తున్నాయి. హయత్ నగర్ 1 డిపో పరిధిలో మంగళవారం నుంచి 12 కాలనీలకు నూతన బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు డిపో మేనేజర్ విజయ్ తెలిపారు. హయత్ నగర్ 1 డిపో పరిధిలోని సూర్య నగర్, బ్లడ్ బ్యాంకు కాలనీ, సుబ్రహ్మణ్యం కాలనీ, హరిహర పురం కాలనీ, వీకర్ సెక్షన్ కాలనీ, తొర్రూర్ డబల్ బెడ్ రూమ్, జయప్రకాశ్ నగర్, డిఫెన్స్ కాలనీ, ముదిరాజ్ కాలనీ, బంజారా కాలనీ, సాయి నగర్ కాలనీ, అబ్దుల్లా పూర్ మెట్టు బీసీ కాలనీలకు బస్సు సౌకర్యం కల్పి స్తున్నామని తెలిపారు. బండ్లగూడ డిపో నుంచి నూతన కాలనీలను రెండు బస్సులను ప్రారంభిస్తామని డిపో మేనేజర్ రమేష్‌బాబు తెలిపారు. బండ్లగూడ డిపో నుంచి ఉదయం 6:45 గంటలకు జయప్రకాష్ నగర్ కాలనీ, అంజనాద్రి నగర్, ఇంద్రప్రస్థ, సాయి నగర్, అయోధ్య నగర్, పాపాయిగూడ, రావి నారాయణ రెడ్డి, హత్తిగూడ డబుల్ బెడ్రూమ్స్ మీదుగా జేబీఎస్ కు బస్సు సర్వీసు ఉందన్నారు. అదేవిధంగా సద్భావన టౌన్షిప్ నుంచి జీఎస్ఐ, సౌత్ అండ్ పార్క్ మన్సూరాబాద్, ఆర్టీసీ కాలనీ, వాస్తు కాలనీ, వాంబే కాలనీ నుంచి అఫ్జల్ గంజ్ కు ఉదయం 2 ట్రిప్పులు, సాయంత్రం 2 ట్రిప్పులు బస్సు సర్వీసు వేస్తున్నట్లు మేనేజర్ రమేశ్ బాబు తెలిపారు.

## బయటపడ్డ అమ్మవారి విగ్రహం.. ప్రత్యేక పూజలు



**దశ, మంచిర్యాల :** మంచిర్యాల జిల్లా ముల్కల మండలం నేలమాలిగలో అమ్మవారి విగ్రహం బయటపడింది. దీంతో ఈ విగ్రహాన్ని చూసేందుకు ఆ పరిసర ప్రాంతాల్లోని గ్రామస్తులు పోటెత్తారు. అమ్మవారి విగ్రహానికి పసుపు, కుంకుమలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారీగా భక్తులు తరలి రావడంతో ఆ ప్రాంతమంతా జనంతో కిక్కిరిసి పోయింది. దాంతో పోలీసులు రంగంలోకి దిగి ప్రజలు క్యూ లైన్ పాటించాలంటూ విజ్ఞప్తి చేశారు. ఒకానొక సమయంలో ప్రజలను అదుపు చేయడం పోలీసులకు కష్టంగా మారింది. ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామమందిరం పూజారీతోపాటు పలువురు పీఠాధిపతులు స్వామీజీలు గోదావరి పరిక్రమ యాత్ర చేపట్టారు.

డిసెంబర్ 12వ తేదీన ఈ యాత్ర.. మంచిర్యాల జిల్లాకు చేరుకుంది. ఈ సందర్భంగా ముల్కల మండలం నేలమాళిగలో గోదావరి నది పుష్కరఘాట్‌కు వెళ్లే మార్గంలో ప్రదేశాన్ని చూపించి.. ఈ ప్రాంతంలో ఏదో తెలియని శక్తి ఉందని చెప్పారు. అందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయినాయి. స్థల యజమాని అనుమతితో స్థానికులు.. ఆ ప్రాంతంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తవ్వకాలు జరిపారు. ఈ తవ్వకాల్లో సింహంపై కూర్చున్న దుర్గాదేవి విగ్రహం బయటపడింది. దీంతో అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి విగ్రహం బయటపడడంతో గ్రామస్తులంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ గ్రామంలో అమ్మ వారి విగ్రహం బయటపడడం తమ అదృష్టమని గ్రామస్తులు ఈ సందర్భంగా వెల్లడించారు.



అబ్దుల్లాపూర్మెట్ మండలం గ్రామపంచాయతీ పరిధిలోని ఏడవ వార్డు అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుంచి బరిలో ఉన్న వలిగొండ సబిత ఎల్లయ్యను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తనకు కేటాయించిన బీరువా గుర్తుకు ఐదో సీరియల్ నెంబర్ పై ఓటు వేసే అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వార్డు అభివృద్ధి ధ్యేయంగా ముందుకు పోతానని ఈ సందర్భంగా అభ్యర్థి వలిగొండ సబితా ఎల్లయ్య స్పష్టం చేశారు. రేపు జరగబోయే పంచాయతీ ఎన్నికల్లో అధిక సంఖ్యలో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

— (దశ, అబ్దుల్లాపూర్ మెట్)

# రాహూల్ గాంధీపై సోషల్ మీడియాలో సెటైర్లు

మొదటి పేజీ తరువాయి



దేశంలోని వ్యాపారులతోపాటు వివిధ దేశాల ప్రతినిధులు, వ్యాపారులు హాజరయ్యారు. కానీ కాంగ్రెస్‌అధికారంలో ఉన్న రాష్ట్రంలో జరుగుతున్న సమ్మిట్‌కు ఆ పార్టీ అగ్రనేత రాహాల్‌గాంధీ మాత్రం రాలేదు. కానీ డిసెంబర్ 13న హైదరాబాద్‌కు వచ్చిన అర్జంటీనా ఫుట్‌బాల్ ప్లేయర్ జెస్సీని చూసేందుకు మాత్రం ప్రత్యేక విమానంలో ల్యాండ్ అయ్యారు. ఇదే ఇప్పుడు చర్చనీయాంశమైంది.తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డెప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రాహుల్ గాంధీకి ప్రత్యేక ఆహ్వానాలు పంపినప్పటికీ, డిసెంబర్ 8, 9 తేదీల్లో జరిగిన గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌కు ఆయన ఒక్క రోజు కూడా రాలేదు. రాష్ట్ర ప్రభుత్వ పనితీరును ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేయాల్సిన అవకాశాన్ని వదులుకున్నారు.

అదే సమయంలో లియోనెల్ మెస్సీని కలవడానికి రాహుల్ ప్రత్యేక ఫ్లైట్‌తో హైదరాబాద్ చేరుకున్నారు. రాష్ట్ర పాలనా విజయాలకు ముందు వ్యక్తిగత ఆసక్తులకు ప్రాధాన్యత ఇవ్వడం రాజకీయ వర్గాల్లో, సామాన్య ప్రజల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. ఈ చర్య పార్టీ ఇమేజ్‌పై ప్రతికూల ప్రభావం చూపవచ్చని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఆరు నెలలుగా ఎస్ఐఆర్(స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) విషయంపై పార్టీ ఆందోళన వ్యక్తం చేస్తున్నప్పటికీ, పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో చర్చ ప్రారంభమైన గంట వరకు లోక్‌సభలో రాహుల్ లేకపోవడం గమనార్హం.

తర్వాత వచ్చి కొన్ని ప్రశ్నలు లేవనెత్తడం ప్రతిపక్ష బాధ్యతలకు సరిపోతుందా అనేది ప్రశ్న. ఇది ఆయన రాజకీయ జాగ్రత్తలపై సందేహాలు రేకెత్తిస్తున్నాయి. మొత్తంగా రాహుల్ గాంధీ చర్యల్లో దృఢసంకల్పం, స్థిరత్వం కనిపించకపోవడం కాంగ్రెస్ భవిష్యత్తుకు సవాల్‌గా మారుతోంది.

రాష్ట్ర ప్రభుత్వాలకు మద్దతు, జాతీయ అంశాలపై పట్టుదల చూపకపోతే పార్టీ ఆకర్షణ క్షీణిస్తుందని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఈ ట్రెండ్ కొనసాగితే 2029 ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మరింత కష్టమని పేర్కొంటున్నారు.

## ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రజలు సహకరించాలి

- పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు
- 43 సమస్యాత్మక గ్రామాలు గుర్తింపు
- సీఐ చరమంద రాజు

**దశ, హుజూర్‌నగర్:** హుజూర్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా రేపు జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాటు చేసినట్లు సిఐ చరమంద రాజు తెలిపారు.మూడో విడతలో జరగబోయే గ్రామపంచాయతీ ఎలక్షన్స్ లో హుజూర్ నగర్ సర్కిల్ పరిధిలోని మొత్తం 114 గ్రామ పంచాయతీలు, 1018 వార్డులలో ఎన్నికలు జరగవలిసి ఉండగా,వాటిలో మొత్తం 18 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం కావడం వలన మిగిలిన 96 గ్రామపంచాయతీలకు డిసెంబర్ 17వ తేదీన ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. హుజూర్ నగర్ సర్కిల్ పరిధిలోని ఐదు స్టేషన్ల ఎస్ఐ,

సిబ్బందితో ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బెల్టు షాపు నడుపుతున్న 46 మందిపై కేసులు నమోదు చేసి,రూ. 1,94,188 విలువైన 409 లీటర్ల లిక్కర్ ను స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. రౌడీ షీటర్ లను,గతంలో కేసులున్న 368 మందిని తహసిల్దార్ ముందు బైండ్ ఓవర్ చేసామని తెలిపారు.

## చలి తీవ్రతకు వణుకుతోన్న ఉత్తరభారతం

మొదటి పేజీ తరువాయి

దట్టమైన పొగ కమ్మేసింది.ఎన్సీఆర్ ప్రాంతాన్ని దట్టంగా పొగ కమ్మేసింది. దీంతో విజిబిలిటీ దారుణంగా పడిపోయింది. ఈ కారణంగా ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించని పరిస్థితి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విమాన, రైలు రాకపోకలపై తీవ్ర ప్రభావం పడింది. ఫ్లైట్ రాడార్24 ప్రకారం.. పొగ మంచు కారణంగా ఇవాళ ఉదయం ఢిల్లీ ఎయిర్‌పోర్టులో ఏకంగా 100కుపైగా విమానాలు రద్దయ్యాయిసుమారు 300 విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. మరోవైపు లో విజిబిలిటీ కారణంగా దాదాపు 100 రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఢిల్లీకి రాకపోకలు సాగించే 90 రైళ్లు సుమారు ఆరు నుంచి ఏడు గంటలు ఆలస్యంగా నడుస్తున్నాయి.పొగ మంచు పరిస్థితి నేపథ్యంలో ప్రయాణికులకు ఢిల్లీ ఎయిర్‌పోర్టు కీలక అడ్వైజరీ జారీ చేసింది. ప్రయాణికులు తమ విమాన స్టేటస్‌ను ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలని సూచించింది. ఇండిగో, ఎయిరిండియా వంటి పలు విమానయాన సంస్థలు ప్రయాణికులకు అడ్వైజరీలు జారీ చేశాయి. విమానాశ్రయంలో దృశ్యగోచరత తగ్గడం వల్ల పలు విమానాలు రద్దు కాగా.. మరికొన్ని ఆలస్యమయ్యాయని తెలిపాయి. విమానాల స్టేటస్ గురించి తెలుసుకోవడం కోసం తమ వెబ్‌సైట్లను పరిశీలిస్తూ ఉండాలని ప్రయాణికులకు సూచించాయి.

# దశ
నిజం.. నిర్భయంగా..

03
మంగళవారం
16-12-2025
WWW.DASHANEWS.COM




## ABVP తెలంగాణ విశ్వవిద్యాలయ విద్యార్థుల సమ్మేళన పోస్టర్

❖ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి

**దశ ఓయూ:** హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి చేతుల మీదుగా ABVP తెలంగాణ విశ్వవిద్యాలయ విద్యార్థుల సమ్మేళన పోస్టర్ ఆవిష్కరించారు. ఈనెల 22,23 వ తేదీలలో 1,000 మంది విద్యార్థులతో జరగబోయే తెలంగాణ విశ్వవిద్యాలయ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమ పోస్టర్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ బాలకృష్ణ రెడ్డి చేతులు మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ABVP జాతీయ కార్యవర్గ సభ్యులు & స్టేట్ యూనివర్సిటీ కన్వీనర్ జీవన్, ఆల్ ఇండియా స్టేట్ యూనివర్సిటీ కో-కన్వీనర్ కమల్ సురేష్ , గోల్కొండ జిల్లా కన్వీనర్ విక్రమాదిత్య, విభాగ్ SFS కో-కన్వీనర్ సుప్రజ గ, సైఫాబాద్ టౌన్ వైస్ ప్రెసిడెంట్లు ఉదయ్ కిరణ్ , చరణ్ సాయి హోత్తం అలాగే పలువురు ABVP కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోదాడ నియోజకవర్గంలో నైతిక విజయం బిఆర్ఎస్ బిఆర్ఎస్ పార్టీదే

❖ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్.
❖ గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థుల్లో అధికంగా పరోక్షంగా బిఆర్ఎస్ మద్దతుతో గెలిచిన వారే..
❖ శిఖండి,శఖుని పాత్రదారుల గ్రామాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే ప్రకటించిన అభ్యర్థులను ప్రజలు చిత్తు చిత్తుగా ఓడించారు.
❖ ప్రజావ్యతిరేక ప్రవాహంలో కాంగ్రెస్ అడ్రస్ గల్లంతు అవడం ఖాయం.



**దశ కోదాడ:** నియోజకవర్గంలో రెండవ విడత పంచాయతీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు అని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. అధికార కాంగ్రెస్ ప్రకటించిన అభ్యర్థుల్లో మూడోంతులకు పైగా ఓటమి పాలు అయ్యారని గెలిచిన వాళ్లలో మా మద్దతుతో గెలిచిన వాళ్ళేని ఎమ్మెల్యే గారు ప్రత్యక్షంగా వీడియో ద్వారా కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేయాలని వేడుకున్నా పెడచెవిన పెట్టిన ప్రజలు కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఎంత దయనీయంగా స్థితిలో ఉందో ఈ ఎన్నికల్లో తేట తెల్లం అయ్యిందని ఆయన అన్నారు అధికార పార్టీ ఎన్ని ప్రలోభాలకు, భయబ్రాంతులకు గురిచేసినా మొక్కవోణి ధైర్యంతో బరిలో నిలిచిన బిఆర్ఎస్ అభ్యర్థులకు ఉద్యమాభివందనాలు అధికార దుర్వినియోగానికి పాల్పడిన అధికార కాంగ్రెస్ నాయకులు, వారికి తొత్తులుగా వ్యవహరించిన పోలీసు యంత్రాంగం అధికారం కోసం అడ్డదారులు తొక్కే కొందరు శిఖండి, శఖుని పాత్రదారులు భావిలో కప్పలు మాదిరి పదవులు అనుభవించి అధికారం మారగానే పార్టీ మారి ఇక్కడ కూడా అదే పాత్రను పోషిస్తున్న కొందరు రాజకీయ సన్యాసులుగా మారారని.

కోదాడ నియోజకవర్గంలో అత్యధిక శాతం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ప్రత్యక్షంగా విజయాడంఖా మోగించి కోదాడ గడ్డ బిఆర్ఎస్ అడ్డా అని మరోసారి నిర్మితమైందన్నారు. అధికార పార్టీ కనుసన్నల్లో పోలీసు యంత్రాంగం పనిచేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారు అందుకు మునగాల ఎన్నికల ఫలితమే నిదర్శనమని అడ్డగోలుగా అడ్డదారిలో అక్రమసంపాదనకు అలవాటుపడిన మండల నాయకుడిపై బిఆర్ఎస్ ఓ నిరుపేద సామాన్యుడిని అభ్యర్థిగా బరిలో దింపితే ప్రజలు సామాన్యుడికి పట్టం కడితే ఈ దౌర్భాగ్యపు కాంగ్రెస్ అండదండలతో ఫలితాన్ని నిలిపివేశారని అయన ధ్వజంమెత్తారు.

ప్రజాస్వామ్య వాదులు ఈ విషయమై ఆలోచన చేయాలిని ప్రజాస్వామ్య పద్దతిలో ప్రజలచేత ఎన్నుకోబడిన బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి గెలుపును కుట్రలు కుతంత్రాలతో నిలిపివేయడం సిగ్గుచేటుని అధికారం ఏ ఒక్కరి సొత్తు కాదు అన్నారు. దీనిపై ప్రజా క్షేత్రంలోనే కాదు ఉన్నత న్యాయస్తానాల్లో ఉద్యమ స్ఫూర్తితో పోరాడుతామని. ఉత్తములమని గొప్పలు చెప్పుకునే ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఉత్తమ్ పద్మావతి ప్రజాస్వామ్య పద్దతిలో గెలిచిన మునగాల అభ్యర్థి విషయంలో అంతః పరిశీలన చేసుకోవాలి. ప్రజాక్షేత్రంలో రీకౌంటింగ్ జరిపిస్తావా? లేక మునగాల పట్టణ కేంద్రంలో ప్రజా విచారణ చేస్తావా? మీ ఇష్టం ఎమ్మెల్యే, మంత్రికి మాజీ ఎమ్మెల్యే బహిరంగ సవాల్ మీడియా సమావేశంలో ఈ కార్యక్రమంలో మునగాల మండల పార్టీ అధ్యక్షులు తొగరు రమేష్, పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్, కోదాడ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శెట్టి సురేష్ నాయుడు, కర్ల సుందర్ బాబు, ఉపేందర్, మీసాల శోభా రాణి, కందిబండ సత్యనారాయణ, అభిదర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జువెలరీ షాప్ ఓనర్ల మధ్య పంచాయితీ

❖ బంగారం ధరలు పెరగడంతో మనస్పర్ధలు
❖ ఆనంద్ జ్యువెలరీ షాప్ ఓనర్ పై సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు



**దశ, ఎల్బీనగర్:** గోల్డ్ రేటు పెరిగిన నేపథ్యంలో జువెలరీ షాప్ ఓనర్ల మధ్య వాగ్వాదం చోటుచేసుకున్న ఘటన సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనకు సంబంధించి ఆనంద్ జ్యువెలర్స్ ఓనర్ విజయ్ కుమార్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సరూర్‌నగర్ పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే... సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కర్మన్ ఘాట్ లోని ఎల్‌ఎన్‌ఎస్ జ్యువలరీ దుకాణంలో మొత్తం 9 మంది పార్ట్నర్స్‌గా ఏర్పడి వ్యాపారం ప్రారంభించారు. ఇందులో అబిడ్స్ లోని ఆనంద్ జ్యువెలర్స్ యజమాని గంగా విజయ్ కుమార్ తన కోడలు లావణ్య పేరిట భాగస్వామిగా ఉన్నారు. కాగా, గోల్డ్ బిజినెస్‌లో పార్ట్‌నర్లుగా ఉన్న విజయ్ కుమార్, లావణ్య తమ వాటాను మరో పార్ట్‌నర్ అల్లంపల్లి శ్రీనివాస్‌కు లీగల్‌గా అమ్ముకున్నారు. ఇందుకు సంబంధించిన డబ్బులు తీసుకున్నప్పటికీ, ఇటీవల గోల్డ్ రేటు పెరగడంతో డబ్బులు తిరిగి చెల్లిస్తామని, కానీ రిజిస్ట్రేషన్ చేయబోమంటూ విజయ్ కుమార్, అతని కోడలు లావణ్య మొండికెశారు. దీనితో బాధితుడు అల్లంపల్లి శ్రీనివాస్ సరూర్‌నగర్ పోలీసులను ఆశ్రయించాడు.

ఈ మేరకు సరూర్ నగర్ పోలీసులు ఆనంద్ జ్యువెలర్స్ ఓనర్ విజయ్ కుమార్, అతడి కోడలు లావణ్యపై BNS చట్టం కింద 316(2), 318(4), 351(2) r/w 3(5) సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దీనిపై బాధితుడు అల్లంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. మా జ్యువలరీ దుకాణంలో భాగస్వామిగా ఉన్న గంగా విజయకుమార్ అతడి కోడలు గంగా లావణ్యలు ఐదు నెలలుగా నేను వెళ్ళిపోతానని చెప్పి, వారి వాటాను రూ. 4.50 కోట్లకు తనకు విక్రయించారని, లీగల్ గా వారి వాటా చెల్లించినట్లు తెలిపారు. డబ్బులన్ని ముట్టిన తర్వాత ఇప్పుడు లాయర్ ద్వారా నోటీసులు పంపించి, మనోవేదనకు గురి చేస్తున్నట్లు పేర్కొన్నారు. పోలీసులు తనకు న్యాయం చేయాలని కోరారు.

## జె.ఈ.ఈ (మెయిన్స్) సజావుగా నిర్వహించాలి

❖ జిల్లా కలెక్టర్ స్నేహా శబరీష్

**దశ, హనుమకొండ:** జాతీయ స్థాయి పరీక్షల నిర్వహణలో పూర్తిస్థాయి పారదర్శకతతో, కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని జిల్లా స్థాయి సమన్వయ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ స్నేహా శబరీష్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జె.ఈ.ఈ (మెయిన్స్)-2026 పరీక్షల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ పరీక్షలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) నిర్వహించనుంది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ ఉమ్మడి ప్రవేశ పరీక్షల సంస్కరణలపై ఉన్నత స్థాయి కమిటీ సమర్పించిన నివేదిక ప్రకారం, జాతీయ స్థాయి పరీక్షలు పారదర్శకంగా, సజావుగా, నిష్పక్షపాతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులతో ఎన్‌టీఏ సమన్వయం చేయాలని సూచించిందన్నారు. జె.ఈ.ఈ (మెయిన్స్)-2026 మొదటి సెషన్ జనవరి 21 నుంచి 30 వరకు, రెండో సెషన్ ఏప్రిల్ 2 నుంచి 9 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో హనుమకొండ జిల్లాలో ఉన్న నాలుగు పరీక్షా కేంద్రాలపై క్షేత్రస్థాయిలో సమగ్ర భౌతిక ఆడిట్ నిర్వహించి నివేదికను సమర్పించాలని కమిటీ సభ్యులను ఆదేశించారు. పోలీస్ శాఖ డీసీపీ రవి, ఏసీపీ నర్సింహారావు, ఈడిఎం శ్రీధర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి గౌరీశంకర్‌లు సమన్వయంతో ఎన్‌టీఏ అందించిన జాబితా ప్రకారం పరీక్షా కేంద్రాలను సందర్శించి ఆడిట్ నిర్వహించాలని తెలిపారు.





## ఏకాదశి లక్ష పుష్పార్చన

**దశ యాదగిరిగుట్ట:** శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి ఏకాదశి పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. ప్రధానాలయ ముఖ మండపంలో ఉత్సవ మూర్తులను వివిధ పట్టువస్త్రాలు, బంగారు, వజ్ర వైఢూర్యాలతో దివ్య మనోహరంగా అలంకరించిన అర్చక స్వాములు ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు. సుగంధ పరిమళ పుష్పాలతో లక్ష పుష్పార్చన చేపట్టారు. పాంచరాత్రాగమానుసారంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వేదపండితులు, అధికారులు భక్తులు పాల్గొన్నారు.



# నాచారం షాహి పరిశ్రమ మహిళా కార్మికుల సమ్మె 8వ రోజుకు

❖ చర్చలు ఫలించకపోతే పోరాటం ఉధృతం: సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పాలడుగు భాస్కర్



**దశ, ఓయూ :** నాచారం షాహి పరిశ్రమలో పనిచేస్తున్న మహిళా కార్మికులు వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సమ్మె ఎనిమిదవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా కోశాధికారి పి.గణేష్ అధ్యక్షత వహించారు. ధర్నాను ఉద్దేశించి సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. మహిళా కార్మికుల పోరాటాలు చరిత్రలో ఎన్నో విజయాలు సాధించాయని గుర్తు చేశారు. కార్మికుల శ్రమను దోచుకుంటూ యాజమాన్యం లాభాలు గడిస్తోందని, అయినా వేతనాల పెంపుపై స్పందించకపోవడం దురదృష్టకరమని అన్నారు. గత ఎనిమిది రోజులుగా కార్మికులు స్వతంత్రంగా సమ్మె చేస్తున్నప్పటికీ యాజమాన్యం నుంచి సరైన స్పందన రాకపోవడంతో సిఐటియు అండగా నిలుస్తోందని తెలిపారు. ఈ పోరాటం విజయవంతం అయ్యే వరకు రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో అన్ని కార్మిక సంఘాల మద్దతు కూడగట్టేందుకు సిఐటియు చర్యలు తీసుకుంటుందని చెప్పారు. గతంలో చెన్నై సాంసంగ్ కంపెనీ కార్మికుల పోరాటంలో సిఐటియు ఎలా అండగా నిలిచిందో, అదే విధంగా షాహి పరిశ్రమ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు వెన్నుదన్నుగా ఉంటామని స్పష్టం చేశారు. ఈ నెల 17, 18 తేదీల్లో ఢిల్లీలో జరిగే సిఐటియు జాతీయ కమిటీ సమావేశంలో షాహి పరిశ్రమలో జరుగుతున్న సమ్మె అంశాన్ని ప్రస్తావిస్తామని తెలిపారు. దేశవ్యాప్తంగా షాహి పరిశ్రమలతో పాటు ఇతర కంపెనీల ముందు ధర్నాలు చేపట్టేలా కార్యాచరణ రూపొందిస్తామని వెల్లడించారు. జెసిఎల్ వద్ద చర్చలు జరపాలని కార్మికులకు సూచించగా, యాజమాన్యం రేపు చర్చలకు రావడానికి అంగీకరించిందని చెప్పారు. చర్చలు కార్మికులకు అనుకూలంగా ఫలిస్తే సమ్మె విరమిస్తామని, లేదంటే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని కార్మికులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర నాయకులు రమేష్, రమ, సోమన్న, ఈశ్వరరావు, సుధాకర్, జె.వెంకటేష్, కవిత, జిల్లా నాయకులు జి.శ్రీనివాసులు, వెంకన్న, రాజశేఖర్, సత్యనారాయణ, రమేష్, సంతోష్, నర్సింగరావు, టియుసిఐ నేత ప్రవీణ్, ఐఎఫ్టియు నేతలు శివబాబు, అరుణ, ఏఐటీయూ నాయకుడు సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులకు గైర్హాజరు అయితే కఠిన చర్యలు

❖ మూడవ విడత ప్రక్రియను పరిశీలించిన అబ్జర్వర్ ప్రశాంత్ జీవన్ పాటిల్,కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



**దశ, రంగారెడ్డి:** ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా సోమవారం పోలింగ్ సిబ్బందిని నియమించుట కొరకై మూడవ విడతలో మూడవ ర్యాండమైజెషన్ ప్రక్రియను జనరల్ అబ్జర్వర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సమక్షంలో పూర్తి చేశారు..సోమవారం జనరల్ అబ్జర్వర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ మరియు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి నేతృత్వంలో జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ మూడవ విడతలో మూడవ ర్యాండమైజెషన్ ప్రక్రియను నిర్వహించారు.జిల్లాలో నిర్వహించే మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి మండలాల వారీగా ఎన్నికల విధులు నిర్వర్తించే 4977 ప్రిసైడింగ్, అధికారులను, ఇతర అధికారులతో కూడిన బృందాలనుర్యాండమైజెషన్ ద్వారా కేటాయించారు.వీరికి ఇప్పటికే మొదటి మరియు 2 వ విడత శిక్షణను ఎంపిక చేసిన వివిధ కేంద్రాలలో మాస్టర్ ట్రైనర్స్ చే పోలింగ్ నిర్వహణపై శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని కలెక్టర్ అన్నారు.

మూడవ విడత మండలాలలో పోలింగ్ సిబ్బందికి 16-12-2025న వారికి కేటాయించిన మండలకేంద్రాలలో మూడవ విడత శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని,శిక్షణ అనంతరం వారికి ఎన్నికల సామగ్రి,పోలింగ్ మెటీరియల్ పంపిణీ చేసి వారిని ప్రత్యేక వాహనంలో పోలీస్ రక్షణ తో పోలింగ్ కేంద్రాలకు తరలించడం జరుగుతుందన్నారు.ఎవరైనా ఎన్నికల విధులకు గైర్హాజరు అయినట్లయితే ఎన్నికల నిబంధనలను అనుసరించి కఠిన చర్యలు తీసుకోబడుతాయని అని కలెక్టర్ హెచ్చరించారు.

మొదటి విడత,రెండవ విడతలలో 125 మందికి పైగా పోలింగ్ సిబ్బంది విధులకుగైర్హాజరుఅయినారని,ఇంకొంతమందిసిబ్బంది విధులకు హాజరై రిజిస్టర్ లో సంతకాలు చేసి ఎన్నికల విధులకు హాజరు కాకుండా ఎంపీడీఓ లకు సహకరించలేదని,వీరందరి పై కఠినంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. మూడవ విడతలో కూడా ఎవరైనా గైర్హాజరైనా,హాజరు అయి ఎన్నికల విధుల్లో పాల్గొనకుండా ఉంటే సస్పెండ్ చేస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్(లోకల్ బాడీస్) డీపిఓ సురేష్ మోహన్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

జ్వాల దశ
నిజం.. నిర్భయంగా..

04
మంగళవారం
16-12-2025
WWW.DASHANEWS.COM



# ఈ కేవైసీ చివరి 15 రోజులు.

మొదటి పేజీ తరువాయి

అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. దీంతో ఈ పరిణామం ఎలా ఉంటుందోనన్న ఆందోళన అటు రేషన్ డీలర్లు, ఇటు జనాలకు మొదలైంది. దీంతో డిసెంబర్ 31 వరకు ముగింపు గడువు కాకుండా మరింత పెంచాలని రేషన్ కార్డుదారులు విజ్ఞప్తి చేస్తున్నారు. అయితే ఈపాస్ యంత్రంలో బయోమెట్రిక్ వేలిముద్రలు కొందరివి నమోదు కావడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి. ఈపాస్ యంత్రంలో నమోదు కాకుంటే తమ తప్పు ఎలా అవుతుందని ప్రశ్నిస్తున్నారు.ఇటీవల మంజూరు చేసిన రేషన్‌కార్డుదారులకు ఇంకా సంక్షేమ పథకాలను మంజూరు చేయడం లేదని లబ్ధిదారులు వాపోతున్నారు. పాత రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యంతో పాటు వంటగ్యాస్, గృహజ్యోతి, ఉచిత కరెంట్ అందిస్తున్నారు. అయితే కొత్త కార్డులు పొందిన వారికి మాత్రం ఈ పథకాలు అందడం లేదు. కొత్త రేషన్ కార్డుదారులకు కూడా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అందించేలా చూడాలని కోరుతున్నారు.

## కాంగ్రెస్ అంటే అభయహస్తం కాదు,

# రిక్త హస్తం :కేటీఆర్

**దశ, హైదరాబాద్:** రెండో దశ పంచాయతీ ఎన్నికల్లోనూ అద్వితీయ ఫలితాలు సాధించిన గులాబీ శ్రేణులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిగెంట్ కేటీఆర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లోనూ సత్తాచాటిన బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలకు ప్రత్యేకంగా అభినందనలు. అడ్డదారిలో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో ఇక కాలం చెల్లిందని పల్లె ప్రజలు తమ ఓటు ద్వారా మరోసారి తేల్చిచెప్పారని అన్నారు. ప్రభుత్వ పెద్దలు ప్రాతినిథ్యం వహించే నియోజకవర్గాల్లోనూ అధికార పార్టీ కోటలు బీటలు వారడం, రాష్ట్రంలో మారుతున్న రాజకీయ ముఖచిత్రానికి నిదర్శనం. రేవంత్ రెండేళ్ల పరిపాలనా వైఫల్యాలకు తోడు, గ్యారెంటీల అమలులో చేసిన ఘోరమైన మోసాలే, కాంగ్రెస్ కు ఉరితాళ్లుగా మారి ఆ పార్టీని ప్రజాక్షేత్రంలో కూకటివేళ్లతో పెకిలిస్తున్నాయి. పార్టీ గుర్తు లేని ఎన్నికల్లోనే అధికార పార్టీ దుస్థితి ఇలా ఉంటే, ఇక పార్టీ గుర్తుపై జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఇంతకన్నా ఘోర పరాభవం తప్పదని అన్నారు. ఆరాచక పాలనతో తెలంగాణ బతుకుచిత్రాన్ని ఛిద్రంచేస్తున్న రేవంత్ రెడ్డికి పంచాయతీ ఎన్నికల్లో వస్తున్న ఈ ఫలితాలు చెంపపెట్టులాంటివి. నాడు బీఆర్ఎస్ హయాంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార పక్షం ఏకపక్షంగా విజయం సాధిస్తే, నేడు కాంగ్రెస్ సగం పంచాయతీలను కూడా గెలవకపోవడం, పల్లె పల్లెనా అధికారపార్టీపై పెల్లుబుకుతున్న ప్రజాగ్రహానికి స్పష్టమైన సంకేతం. కాంగ్రెస్ అంటే అభయహస్తం కాదు, రిక్త హస్తం అని రెండేళ్ల పాలనలోనే తేలిపోయిన నేపథ్యంలో ఇక సీఎం రేవంత్ అసమర్థ పాలనలో అసెంబ్లీ ఎన్నికల నాటికి అధికార పార్టీ అడ్రస్ గల్లంతు కావడం ఖాయమని అన్నారు.





## ఎలిమినేడులో బీఆర్ఎస్ నేతలు మంచిరెడ్డి కిషన్ రెడ్డి

# & ప్రశాంత్ రెడ్డి విస్తృత ప్రచారం

మొదటి పేజీ తరువాయి

పాల్గొన్నారు. ముందుగా గ్రామానికి విచ్చేసిన నేతలకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటి ప్రచారంలో పాల్గొని, ప్రజలు కత్తెర గుర్తుపై ఓటు వేసి యాదమ్మ గారితో పాటు 12వార్డుల్లో బీఆర్ఎస్ బలపరిచిన వార్డు సభ్యుల అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. గ్రామ చౌరస్తాలో నిర్వహించిన సమావేశంలో ప్రజలనుద్దేశించి ప్రసంగించిన నేతలు, బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో గ్రామం, రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని, ముఖ్యంగా కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాల వల్ల అన్ని వర్గాలకు లాభం చేకూరిందని ఈసందర్భంగా గుర్తు చేశారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఏమి సాధించారో చెప్పాలని ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను తమవిగా చెప్పుకుంటూ కాంగ్రెస్ నేతలు తిరుగుతున్నారని విమర్శించారు. ఈ నెల 17వ తేదీన జరగబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కత్తెర గుర్తుకు ఓటు వేసి, అధికార పార్టీకి తగిన బుద్ధి చెప్పి, గ్రామాభివృద్ధిని మళ్లీ ప్రారంభించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.



# ఎస్పి బాలసుబ్రహ్మణ్యం ఎందరికో ఆదర్శంగా నిలిచారు

**మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు.**

**దశ, హైదరాబాద్:** ప్రతి ఒక్కరి మనసుల్లో బాలసుబ్రహ్మణ్యం చిరస్థాయిగా ఉండిపోతారని, ఎస్పి బాలసుబ్రహ్మణ్యం ఎందరికో ఆదర్శంగా నిలిచారని అన్నారు. రవీంద్రభారతిలో ఎస్పి బాలసుబ్రహ్మణ్యం 7 అడుగుల కాంస్య విగ్రహాన్ని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు. ee కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మంత్రి శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మీడియాతో మాట్లాడుతూ.. భావితరాల కోసమే రవీంద్ర భారతిలో బాలసుబ్రహ్మణ్యం విగ్రహం ఆవిష్కరించామని, స్వర సార్వభౌమత్వానికి బాలసుబ్రహ్మణ్యం నిలువెత్తు నిదర్శమని కొనియాడారు. బాలు మన మధ్య లేకపోయినా.. పాట రూపంలో మనతోనే ఉన్నారని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. అప్పుడు నెల్లూరు వాడిని.. ఇప్పుడు తెలంగాణ వాడినని.. ఇక్కడ ఉంటున్నా కాబట్టి తెలంగాణ వాడినని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఎంబీబీఎస్ స్టూడెంట్ దుర్మరణం

**హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన**



**దశ, ఎల్బీనగర్ :** రోడ్డు ప్రమాదంలో ఎంబీబీఎస్ స్టూడెంట్ దుర్మరణం చెందగా, ఆమె తండ్రి తీవ్ర గాయాల పాలయ్యి చికిత్స పొందుతున్నారు. ఈ ప్రమాదం హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం ఉదయం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. హయత్ నగర్ పరిధిలోని ఆర్టీసీ కాలనీ లో నివాసం ఉండే ఎంసాని పాండు కుమార్తె ఎంసాని ఐశ్వర్య(19) మహబూబ్ నగర్ లో ని గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ ఫైనల్ ఇయర్ చదువుతోంది. సోమవారం ఉదయం.. పాండు కూతురుతో కలిసి ఆర్టీసీ కాలనీ వద్ద బస్సు ఎక్కేందుకు రోడ్డు దాటి బస్టాండుకు వెళ్తుండగా అతి వేగంతో వచ్చిన కారు ఢీ కొట్టింది. ప్రమాదంలో తండ్రీకూతుళ్ళిద్దరికీ తీవ్ర గాయాలు కాగా.. స్పందించిన స్థానికులు వెంటనే ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరిశీలించిన డాక్టర్లు అప్పటికే ఐశ్వర్య మృతి చెందినట్టు ధ్రువీకరించారు. ఆమె మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఉస్మానియా ఆసుపత్రి మార్చురీకి తరలించినట్లు పోలీసులు తెలిపారు. గాయపడిన తండ్రి పాండును మెరుగైన చికిత్స కోసం వేరే ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నాగరాజ్ గౌడ్ తెలిపారు. ఈ ప్రమాదం డ్రైవర్ నిర్లక్ష్యం, అతివేగమే కారణమని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు.

# గులాబీకి ఊహించని ఫలితాలు..

మొదటి పేజీ తరువాయి




రెబల్స్ ఉండడం గమనార్హం.మొదటి విడతలో 4వేల 230 సర్పంచ్ స్థానాల్లో..ఏకగ్రీవాలతో కలిపి అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు 2వేల 425 స్థానాల్లో గెలిచారు.ఇక బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు 1,168 స్థానాల్లో గెలిచారు. బీజేపీ మద్దతు ఇచ్చిన స్థానాల్లో 189 మంది విజయం సాధించారు. సీపీఎం 24 సీట్లు, సీపీఐ 23 స్థానాలను గెలుచుకున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. పంచాయతీ ఎన్నికల్లో స్వతంత్రులు 401 స్థానాల్లో సత్తా చాటారు. ఇదే సమయంలో ఫస్ట్ ఫేజ్ పంచాయితీ ఎన్నికల్లో ప్రతిపక్ష బీఆర్ఎస్‌కు 27 శాతం అనుకూల ఫలితాలు వచ్చాయి.ఓ రకంగా ఇది గులాబీ పార్టీ కూడా ఊహించలేదని అంటున్నారు. ఎందుకంటే అసలు బీఆర్ఎస్ పార్టీ పంచాయతీ ఎన్నికలను అంత సీరియస్‌గా తీసుకోలేదు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటమితో కాస్త నిరాశలో ఉన్న గులాబీ పార్టీ లీడర్లు, క్యాడర్.. పల్లె పోరుపై పెద్దగా దృష్టి పెట్టలేదు. కనీసం పార్టీ అధిష్టానం ఒక రివ్యూ కూడా చేయలేదు. సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఉన్నచోట మినహా మిగతా నియోజకవర్గాల్లో సర్పంచ్ ఎన్నికలను కారు పార్టీ పెద్దగా పట్టించుకోలేదని ముందు నుంచి ప్రచారం జరుగుతోంది. అధిష్టానం నుంచి అండ లేకపోయినా, ఎమ్మెల్యేలు, ఇంచార్జీలు పట్టించుకోకపోయినా..లోకల్ బీఆర్ఎస్ లీడర్లు మాత్రం పట్టుబట్టి..ఎన్నికల్లో ఫైట్ చేశారు. దీని ఫలితమే మొదటి విడత ఎన్నికల్లో 1,168 సర్పంచ్‌లను గెలిచేలా చేసిందని చెబుతున్నారు.ఏ మాత్రం ఊహించనట్లుగా ఫస్ట్ ఫేజ్ పంచాయతీ ఎన్నికల్లో 1,168 సర్పంచ్ స్థానాలను గెలవడంతో బీఆర్ఎస్ అధిష్టానం అలర్ట్ అయ్యిందట. సీరియస్‌గా తీసుకోకపోయినా ఇన్ని స్థానాల్లో గెలిచామంటే అదే ఇంకాస్త దృష్టి పెట్టి ఉంటే మరింత మెరుగ్గా రిజల్ట్స్ వచ్చేవని చర్చించుకుంటున్నారట. అందుకే సెకండ్, థర్డ్ ఫేజ్ పంచాయతీ ఎన్నికలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సీరియస్‌గా దృష్టి పెట్టారని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. కాస్త ఆలస్యంగా మేలుకున్న బీఆర్ఎస్‌కు సర్పంచ్ ఎన్నికల సమరం ముగిసే నాటికి ఎంతవరకు అనుకూల ఫలితాలు వస్తాయో చూడాలి మరి.

# దేశంలో ఏడో ప్లేస్ లో తెలంగాణ ఎగుమతులు...

మొదటి పేజీ తరువాయి



విశ్లేషిస్తున్నారు.గుజరాత్ టాప్, చండీగఢ్ లాస్ట్..దేశంలో గుజరాత్ ఎగుమతుల్లో మొదటి స్థానం కొనసాగుతోంది. 2024-25లో 1,16,332 మిలియన్ డాలర్లు విలువైన ఎగుమతులు జరిగాయి. అయితే గత మూడేళ్లుగా ఇక్కడ తగ్గుదల కనిపిస్తోంది. చండీగఢ్‌లో ఎగుమతులు అతి తక్కువగా 14 మిలియన్ డాలర్లు మాత్రమే. తెలంగాణ కంటే ఎక్కువ ఎగుమతులు చేసిన రాష్ట్రాలు.. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, ఉత్తరప్రదేశ్.

**దక్షిణ రాష్ట్రాల ఎగుమతుల విలువలు (మిలియన్ డాలర్లలో)**

| రాష్ట్రం : | 2023-24 | 2024-25 |
|---|---|---|
| ఆంధ్రప్రదేశ్: | 19,760 | 20,782 |
| కర్ణాటక : | 26,632 | 30,481 |
| తెలంగాణ : | 14,026 | 19,123 |
| తమిళనాడు : | 43,556 | 52,074 |


**తెలంగాణ ఎగుమతుల పురోగతి సంవత్సరం ఎగుమతుల విలువ (మిలియన్ డాలర్లలో)**

2017-18:6, 572, 2018-19:7,168
2019-20:7,359, 2020-21: 8,707
2021-22:10,951, 2022-23:11,412
2023-24:14,026,2024-25:19,123

# ఎగ్జిబిషన్ మ్యాచ్ లలో ఆడని మెస్సీ..

మొదటి పేజీ తరువాయి

**ఆడకపోవడానికి కారణమిదే..!**



హైదరాబాద్‌లో అయినా కోల్‌కతానే కాదు.. ఇంకెక్కడా మెస్సీ ఎగ్జిబిషన్ మ్యాచ్‌లు ఆడడు. దీనికి కారణం ఈగో కాదు ..దీనికి అనేక ఆర్థిక లావాదేవిలు, స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్, రిస్క్ అసెస్‌మెంట్, ఇన్సూరెన్స్ ఇలా చాలా కారణాలున్నాయి. మెస్సీ అనే వ్యక్తి కేవలం ఓ ఫుట్ బాలర్ కాదు. అతను వేల కోట్ల రూపాయల అసెట్. అతని ప్రతీ అడుగూ కొన్ని వందల కోట్లతో ముడిపడి ఉంటుంది. అతను మాట్లాడినా.. కాలు కదిపినా లేదా కదపకపోయినా.. చాలా "లెక్కలు" ఉంటాయి. ఖాళీగానే ఉన్నాడు కదా.. ట్రాక్ ప్యాంట్ ఎందుకు.. ? షార్ట్స్ వేసుకుని వచ్చేయొచ్చుగా అన్నట్లు ఉండదు.మెస్సీ పాదాల ఇన్సూరెన్స్ 9వేల కోట్లు..!అవును.. .మీరు చదివింది నిజమే.. మెస్సీ పాదాల విలువ 1 బిలియన్ డాలర్.. అక్షరాలా 9వేల కోట్లు. అందులో ఎడమపాదానికే 7వేల కోట్ల ఇన్సూరెన్స్ ఉందని అంచనా. మెస్సీ కాళ్లు సాధారణ కాళ్లు కావు. అంతర్జాతీయ స్పోర్ట్స్ ఇన్సూరెన్స్ అంచనాల ప్రకారం, అతని కెరీర్‌లో వివిధ దశల్లో మెస్సీ కాళ్లకు సుమారు 700 మిలియన్ డాలర్ల నుంచి 1 బిలియన్ డాలర్ల వరకు ఇన్సూరెన్స్ ఉందని అంచనా. ఈ సంఖ్యలు అధికారికంగా బయటకు రావు. కానీ విలువ ఎంత భారీదో చెప్పడానికి ఇవే చాలు.మెస్సీ లాంటి ఆటగాడి పైన కొన్ని వేల కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతుంది. అతన్ని స్పాన్సర్ చేస్తున్న క్లబ్, అతని ఎండార్స్‌మెంట్లు, మ్యాచ్‌లు, బ్రాడ్‌కాస్టింగ్ రైట్స్ ఇలా ఎక్కడ చూసినా కోట్ల డాలర్లు ఉంటాయి. అలాంటి వ్యక్తికి చిన్న గాయమైతే.. చాలు మొత్తం మునిగిపోతాయి. అందుకే దీని నుంచి రక్షణ కోసం భారీ ప్రీమియంతో పాలసీలు తీసుకుంటారు. కెరీర్‌ను ముగించేంత పెద్ద గాయాలు, దీర్ఘకాలిక గాయాల నుంచి ఈ పాలసీలు కాపాడతాయి. అదే అసలు ట్విస్ట్ఇన్సూరెన్స్ ఉందికదా.. ఇక ఆడటానికి ఏమైంది అనుకోవచ్చు. ఈ బీమా అనేది అధికారిక మ్యాచ్‌లు, యూరో లీగ్ వంటి పెద్ద వాటికే కవర్ అవుతుంది. దేశాల మధ్య పోటీలు, ప్రతిష్టాత్మక లీగ్‌మ్యాచ్‌లకు ..వాటి ప్రాక్టీస్ సెషన్లు క్లబ్ అనుమతించిన ట్రైనింగ్ సెషన్లు—వంటి వాటికి మాత్రమే ఇవి వర్తిస్తాయి. అయితే ఎగ్జిబిషన్, చారిటీ, ప్రమోషనల్ మ్యాచ్‌లు మాత్రం ఈ పరిధిలోకి ఆటోమేటిగ్‌గా వచ్చేయవు. ఎగ్జిబిషన్ మ్యాచ్‌ను కవర్ చేయాలంటే క్లబ్, మెడికల్ టీమ్, ఇన్సూరెన్స్ కంపెనీ—మూడు కలిసి ప్రత్యేక అనుమతి ఇవ్వాలి. అదనంగా కోట్లలో ప్రీమియం చెల్లించాలి. అంతా చేసినా రిస్క్ మాత్రం అలాగే ఉంటుంది. ఇలాంటి మ్యాచ్‌లతో గాయం అయితే కేరీర్ మొత్తం ఆగిపోతుంది. అది మెస్సీ ఒక్కడికే ఇబ్బంది కాదు. కొన్ని వేల కోట్ల రూపాయల వ్యాపారా సామ్రాజ్యం దెబ్బతింటుంది. అందుకే పెద్దగా ప్రయోజనం లేని ఎగ్జిబిషన్ చారిటీ మ్యాచ్‌ల కోసం క్లబ్‌లు మెస్సీ లాంటి ఆటగాడితో రిస్కులు చేయవ్.. కాబట్టి చాలా కఠినంగా ఈ మ్యాచ్‌లకు 'నో' చెబుతారు, మెస్సీ లాంటి ఆటగాడు.. వన్ టైమ్ వండర్ కాదు.. ఈ ఒక్కరోజుకే స్టార్ కాదు. అతనొక లాంగ్‌టర్మ్.. హై రిటర్న్ అసెట్. బిజినెస్ పరిభాషలో అతనొక ఆస్తి.. అతనే ఓ ఆర్థిక వ్యవస్థ. కాబట్టి అలాంటి వ్యవస్థను కాపాడేందుకు అన్ని ప్రయత్నాలూ జరుగుతాయి. ఇదంతా మనం షార్ట్స్ వేసుకుని.. బూట్లు తగిలించుకుని గ్రౌండ్‌లోకి దిగినంత ఈజీ కాదు.

Printed and Published by B. Kalpana on behalf of Kalpana Publications.
Printed & Published at Flat No. 101, Sri Heights Apartment, Shilpi Colony, Pasumamula Road, Pedda Amberpet, Rangareddy- 50105. Editor: B. KALPANA, RNI Reg No. TGTEL/25/A4195.